# ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల సమావేశం

ఒంగోలులోని ఎ.కె.వి.కె.జూనియర్ కళాశాల ప్రాంగణంలో ది.06-01-2013 (ఆదివారం)ఉదయం10 గంటలకు జరిగిన ఎయిడెడ్ యాజమాన్యాల సమావేశానికి స్థానిక కళాశాల సెక్రటరీ& కరస్పాండెంట్ శ్రీ బత్తిని నరశింహారావుగారు అధ్యక్షత వహించినారు.

ఈ సమవేశంలో రాష్ట్ర ఎయిడెడ్కాలేజీల యాజమాన్యాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.సత్యనారాయణగారు, జవహర్ భారతి జూనియర్ కాలేజి,కావలి కరస్పాండెంట్ శ్రీ పాపయ్యగారు,ఆంధ్రలయోలా కాలేజి విజయవాడకరస్పాండెంట్ ఫా. ఫ్రాన్సిస్ జేవియర్, ప్రవేట్ జూనియర్ కళాశాల, వెలుగోడు సెక్రటరీ డా॥సురేంద్రకుమార్, బి.వి.కె.కాలేజ్, విశాఖపట్నం సెక్రటరీ శ్రీ లక్ష్మీపతిరాజుగారు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వి.యల్.పి.రాజు గారు, ఎయిడెడ్ కళాశాలలోఉన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేయవలసిన ప్రయత్నాలను తెలియజేసినారు. వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు కూడా వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చినారు.

రాష్ట్ర నలుమూలలనుండి ఈ సమావేశానికి హాజరైన డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల యాజామాన్యాల ప్రతిని-ధులు చర్చించి, ఈ క్రింది సమస్యలను ప్రజాప్రతినిధుల సహాయ,సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంవారి దృష్టికి తీసుకెళ్ళి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఏకగ్రీవంగా ఆమోదించినారు.

## తీర్మానాలు

1. జి.ఓ.ఎమ్.ఎస్.నం.35 వెంటనే రద్దుపరచాలి.
2. ఎయిడెడ్ కళాశాలలో ఉద్యోగుల నియామకాలను పునరుద్దరించాలి.
3. ప్రభుత్వ కళాశాలలకు ఉన్న అన్ని సౌకర్యాలను ఎయిడెడ్ కళాశాలలకు కూడా సమానంగా కల్పించాలి.
4. ఎయిడెడ్ కళాశాలల రెన్యూవల్ అఫిలియేషన్ ఫీజును రద్దుపరచాలి.
5. ఎయిడెడ్ కళాశాలల అఫిలియేషన్ రెన్యూవల్ సందర్భంలో ఉన్న ఫైర్ సర్టిఫికేట్ నిబంధనను తొలగించాలి.
6. కంటిన్జెన్సీ ఉద్యోగులను క్రమబద్దీకరించాలి.

**(బి. నరశింహారావు)**
కన్వీనర్
ఎయిడెడ్ కళాశాలల మేనేజిమెంట్స్ అసోసియేషన్,ఎ.పి.
**(సెల్ నం.9440835656,9291545593,9490300105)**